కాలం చెల్లిన ఆర్‌టిసి బస్సులు

నిలిచి పోవడంతో ప్రయణికులకు ఇక్కట్లు

ప్రజాశక్తి-అనంతగిరి:జిల్లాలో అనంతగిరి, అరకు, డుంబ్రిగుడ ఘట్ రోడ్డులో నడుస్తున్న ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. అంతంత మాత్రంగా నడుస్తున్న పల్లె వెలుగులు బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆగి పోతున్నాయి. సోమవారం బొర్రా జంక్షన్‌లో బస్ నిలిచి పోయింది. ఈ విధంగా బస్సులు ఘాట్రోడ్లో తరచూ ఆగిపోతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బోర్ర జంక్షన్లో డీలక్స్ బస్సు కూడా సాంకేతిక లోపంతో ఆగిపోయింది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులపై శ్రద్ధ వహించాలని పలువురు కోరుతున్నారు.

బొర్రా జంక్షన్ వ్ద నిలిచిన బస్సు

ఉపాధ్యాయులు గైర్హాజరైతే చర్యలు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి-పాడేరు, :- అల్లూరి జిల్లాలో ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయని, వీరిని చూస్తూ ఉపేక్షించేది లేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ తెలిపారు. సోమవారం జిల్లా విద్యా శాఖాధికారులతో పాడేరు కాఫీ హౌస్‌లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సభ్యులు సీతారాం మాట్లాడుతూ, డ్రాప్ ఔట్లు జిల్లాలో ఎంతమంది ఉన్నారు, గుర్తింపుపై ఆరా తీశారు. డుమ్మా కొడుతూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు త్వరిత గతిన నివేదిక సమర్పించాలని ఆయా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలలను మత్తు పదార్థాలు, వ్యసనాలకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టేలా ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని కమిషన్ సభ్యులు ఆదేశించారు. బాలలు, విద్యార్థుల జీవితాలను ఛిద్రం చేస్తున్న మత్తు పదార్థాలు, బాలల అక్రమ రవాణా వ్యవహారాలపై కమిషన్ పర్యవేక్షణ జరుపుతోందన్నారు. జిల్లాలో పిల్లలతో, విద్యార్థులతో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సరఫరా చేయిస్తున్న వారిని అరెస్టులు చేయడమే కాకుండా వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలతో బాలలు మత్తు పదార్థాలు, అక్రమ బాలల రవాణా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు సమాయత్త మవుతున్నామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు ఎం. రజనీ, ఐసిడిఎస్. పిడి ఎన్.సూర్యలక్ష్మి, సిడిపిఓలు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్.రజని, పిఒడిటిటి భారతి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ లవకుశ పాల్గొన్నారు.

హుకుంపేట: బాలల హక్కుల కమిషన్ మెంబర్స్ గోండు సీతారాం, టి.ఆదిలక్ష్మి లను మోదకొండమ్మ గుడి వద్ద బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ కో కన్వీనర్ కె.ఆనంద్, జె.బలన్నలు మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక హుకుంపేట బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ కో కన్వీనర్ కె.ఆనంద్, జె. బలన్న మాట్లాడుతూ, మండలంలో శిశు మరణాలు, ఆశ్రమ పాఠశాలలు మరణాలు, పౌష్టికాహారం, తదితర అంశాలపై చర్చించి కమిషన్ దృష్టికి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బి.లవకుశ, పార సంస్థ ప్రసన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు

రైతు భరోసా కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న ఎంపిటిసి, రైతులు

ధాన్యం డబ్బులు చెల్లించాలని రైతుల నిరసన

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించిన రైతులకు తక్షణమే డబ్బులు చెల్లించాలంటూ సోమవారం రాజవొమ్మంగి రైతు భరోసా కేంద్ర వద్ద దూసరపాము రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎఒ రమేష్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజులకే డబ్బులు రైతుల ఖాతాలో జమవుతాయని తొలత అధికారులు తెలిపారని, ఇప్పటికి 40 రోజులైనా డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు, నూర్చే మిషన్లకు డబ్బులు అప్పుచేసి పెట్టుబడి పెట్టామని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని రైతులు తెలిపారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంపై దూసరపాము ఎంపిటిసి నల్ల సత్యనారాయణ నిలదీశారు. దీనికి స్పందించిన ఎఒ రమేష్‌నాయుడు ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

తాగునీటి పథకాల పనులు జాప్యం చేస్తే చర్యలు

▶▶ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ▶▶ పనులు పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-పాడేరు టౌన్: పనులు పురోగతిలో ఉన్నాయి, పనులు జరుగుతున్నాయని ఎంతకాలం చెబుతారు, తాగునీటి పథకాల నిర్మాణాలు జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న తాగునీటి పథకాల నిర్మాణాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం ఆయన కార్యాలయంలో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రావిటీ పథకాలు, బోరుబావులు నిర్మాణం, పైపులైన్ల పురోగతి, బిల్లు వెబ్సైట్ నమోదు, వేసవి కార్యచరణ ప్రణాళికలపై ఆరా తీసారు. టెండరు సొంతం చేసుకున్న కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన తరువాత నిర్మాణపు పనులు చేపట్టక పోతే రాత పూర్వకంగా నోటీస్ జారీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయలేదని అనంతగిరి మండలం డిఇ, డుంబ్రిగుడ ఎఇలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్చి 10వ తేదీలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. నిర్మాణలు పూర్తి చేసిన పనులకు బిల్లులు ఆన్ లైన్‌లో నమోదు చేసి చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో 11 మండలాల డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి

గ్రామాల్లో సమస్యలపై ఆరా

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని భీమవరం పంచాయతీ భీమవరం, గంగరాజుపుట్టు తదితర గ్రామాలను జడ్పిటిసి రేగం మత్స్యలింగం సోమవారం సందర్శించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని మంచినీరు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలను జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక నిధులతో పూర్తి చేస్తామన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల (పెదగరువు) ఫుడ్ పాయిజన్‌పై బాలికలను పరామర్శించారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శుభం బన్సల్

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

సబ్ కలెక్టర్ శుభం బన్సల్

ప్రజాశక్తి - రంపచోడవరం

రంపచోడవరం మండలం, రంప గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంల వద్ద ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయ సమావేశ మందిరంలో తహశీల్దార్లు, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, అగ్ని మాపక, పోలీసు, రోడ్లు భవనాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, రంప శివాలయం కమిటీ సభ్యులతో సబ్ కలెక్టర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని రంప, గురబంద, పూతిగుంట తదితర గ్రామాలలో మహాశివరాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్తు, తాగునీరు, వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తటసంబంధిత అధికారులను ఆదేశించారు. అంబులెన్స్ కూడా అందుబాటులో పెట్టాలన్నారు. రంప కొండపై 18వ తేదీ ఉదయం నుండి స్థానాలకు వచ్చే మహిళలకు బట్టలు మార్చుకునేందుకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనాల రాకపోకలకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శివరాత్రి రోజు ఉదయం నుండి రంపచోడవరం పంచాయతీ కార్యాలయం నుండి రంప వరకు ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. వికలాంగులు, వృద్ధులకు, గర్భిణులు వెంటనే దర్శించుకునే విధంగా అనుమతించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు పి.వెంకటేశ్వరరావు, కె.సుధాకర్ బాబు, సుబ్రహ్మణ్యం, డాక్టరు రాధిక, ఎంపిడిఒలు ఎంవిఆర్ కుమార్ బాబు, ఎం.బాపన్న దొర, ఆర్‌టిసి డిం రమణ, డిఇలు సాయి సతీష్, రాజేంద్రబాబు, ఎ.వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్‌ఓ పీటర్, మెడికల్ అండ్ హెల్త్ అధికారి అన్నపూర్ణ, ఎఇ సిహె.శ్రీనివాసరావు. ప్రదీప్, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

జడ్జి నియామకానికి గిరిజన సంఘం వినతి

ప్రజాశక్తి-పాడేరు:చింతపల్లి జ్యుడీషియల్ కోర్టులో పూర్తిస్థాయి జడ్జిని నియమించాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు చింతపల్లి తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకి వారానికి ఒకరోజు శుక్రవారం మాత్రమే పూర్తిస్థాయి కేసులు పరిశీలన జరుగుతుందని, మిగతా రోజులు నర్సీపట్నంలోనే కేసులు పరిష్కారం వాయిదాలు జరుగుతు న్నాయన్నారు.నర్సీపట్నం కోర్టుకి పూర్తిస్థాయి జడ్జి, చింతపల్లికి ఇన్చార్జి కావడంతో ఈ ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. చింతపల్లి, గూడెం, కొయ్యూరు మండలాలకు చెందిన వారంతా చింతపల్లి కోర్టుకు వస్తుంటారన్నారు. చిన్న చిన్న కేసుల్లో ఉన్న సామాన్య వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ మానసిక వేదనకు గురి అయ్యే పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ ఇబ్బందులు ఉన్నందున చింతపల్లి జ్యూడిషియల్ కోర్టుకి పూర్తిస్థాయి జడ్జిని నియమించాలని కోరారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న పడాల్

డముకులో గిరిజన నేతరుడు నిర్మిస్తున్న ఇల్లు

డముకులో అక్రమంగా నిర్మాణాలు

ప్రజాశక్తి- అనంతగిరి:ఏజెన్సీలో గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం, పీసా భూ చట్టాలను గిరిజనేతరులు దుర్వినియోగం చేస్తున్నారు. మండలంలోని కొండిభ పంచాయతీ పరిధి డముకు గ్రామంలో గిరిజనేతరుడు డైన గురులు అరకు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో దుకాణాలు, ఇల్లు కట్టి క్రయవిక్రయాలు విచ్చల విడిగా నిర్వహస్తున్నా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.ఈ వ్యాపారంలో లక్షలు చేతులు మారుతున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా డమకు గ్రామంలో సంబదిత రెవెన్యూ అదికారులు స్పందించి అక్రలకు పాల్పపడుతున్న గిరిజన నేతరుడుపై చర్యలు కోవాలని స్దానికులు డిమాండ్ చేస్తున్నారు.

పథకాలు కొనసాగించాలి

ప్రజాశక్తి -పాడేరు : వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 26 ఎస్సి, ఎస్టీ సంక్షేమ పథకాలు కొనసాగించాలని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ (కోనసీమ) ఇంచార్జి పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం దారి మళ్లించిన ఎస్సి, ఎస్టీ సంక్షేమ పథకాల నిధులు వారికే ఖర్చు చేయాలన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, ఎస్టీ మోర్చా జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షుడు చింతా దుర్గారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సెరభ వేమనబాబు పాల్గొన్నారు.

జీలుగు కల్లు కల్తీ చేసి వ్యక్తి మృతికి కారణమైన నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -సీలేరు

జీలుగు కల్లు కల్తీ చేసి పాంగి లోవరాజు అనే యువకుని మృతికి కారణమైన మతము త్రినాధరావును పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. చింతపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎఎస్‌పి శివ కిషోర్ కేసు వివరాలను వెల్లడించారు. ఎఎస్‌పి కథనం ప్రకారం... జీకే వీధి మండలం గాలికొండ పంచాయితీ ఆకులూరు గ్రామానికి చెందిన పాంగి రామదాసు ఇంటికి ఇటీవల ఒడిశా నుంచి బంధువులు వచ్చిన సందర్భంగా అదే గ్రామానికి చెందిన మతం సహదేవ్ వద్ద 10 లీటర్ల జీలుగు కల్లును కొనుగోలు చేశారు. ఈ కల్లు తాగిన రామదాసు, ఆయన కుమారుడు పాంగి లోవరాజు, బంధువులు కొర్ర డాలిమా, కొర్ర బొందు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిలో పాంగి లోవరాజు మృతి చెందాడు. దీనిపై సీలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌పి ఆదేశాల మేరకు జికె.వీధి సిఐ అశోక్‌కుమార్, సీలేరు ఎస్ఐ రామకృష్ణ పూర్తిగా విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. ఆకులూరు గ్రామానికి చెందిన మతం త్రినాధరావు, ఆయన చిన్నాన్న కొడుకు మతం సహదేవ్‌తో కలిసి వ్యవసాయం చేస్తూ జీలుగు చెట్టు ద్వారా వచ్చిన ఆదాయాన్ని సమానంగా పంచుకునేవారు. త్రినాధరావు మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ఇద్దరి మధ్య విబేధాలు వచ్చి భూమి, కళ్ళు చెట్లు పంపకాలు చేసుకున్నారు. నాటి నుంచి వీరి మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. కుటుంబంతో బాగా జీవిస్తున్న సహదేవ్‌ను చూసి జీర్ణించుకోలేని త్రినాధరావు, తను వ్యవసాయం చేసి బతకలేకపోతున్నానని, జీలుగు చెట్టు తనకు ఇవ్వాలని రెండు వారాల క్రితం వాలీబాల్ కోర్టు వద్ద సహదేవ్‌ను అడిగాడు. కళ్లు చెట్టు ఇస్తే నేను ఎలా బతకాలని సహదేవ్ ఇవ్వడానికి నిరాకరించాడు. ఈ క్రమంలో కళ్ళు ఎలా తీసి అమ్ముతావో చూస్తానని సహదేవ్‌ను త్రినాధరావు బెదిరించాడు. ఈ నేపథ్యంలోనే సహదేవ్ కుటుంబ సభ్యుల్ని హతమార్చాలని ఉద్దేశంతో త్రినాధరావు ఈ నెల 5న మధ్యాహ్నం 3 గంటల సమయంలో కళ్ళు చెట్టు వద్దకు వెళ్లి సమీపంలో ఉన్న బుగ్గి చెట్టు పిక్కలను పొడి చేసి కళ్లు చెట్టుకు కట్టిన బిందెలో కలిపాడు. సహదేవ్ ఆ తరువాత రోజు తీసిన కళ్లను అదే గ్రామంలోని ఎగువ వీధికి చెందిన పాంగి రామదాసుకు విక్రయించాడు. ఆ కళ్లు తాగిన రామదాసు, ఆయన కుమారుడు లోవరాజు, బంధువులు అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించి లోవరాజు మృతి చెందాడు. నాటి నుండి త్రినాధరావు గ్రామంలో లేకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఒడిశాలోని తన కుమార్తె దగ్గరకు పారిపోవడానికి బస్సు ఎక్కడానికి నడుచుకుంటూ వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. కళ్ళు చెట్టును సీజ్ చేసి, త్రినాధరావును రిమైండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో జికే వీధి సిఐ అశోక్ కుమార్, సీలేరు ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశ పెట్టి కేసు వివరాలు వెల్లడిస్తున్న చింతపల్లి ఎఎస్‌పి శివ కిషోర్

బాధితులందరికీ వరద నష్టపరిహారం ఇవ్వాలని వినతి

అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్

ప్రజాశక్తి-విఆర్.పురం

2022 జులై, ఆగస్టు నెలల్లో వచ్చిన గోదావరి వరదల కారణంగా ముంపునకు గురైన ప్రతి వరద బాధితునికీ నష్టపరిహారం చెల్లించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తహశీల్దారు శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంలో జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు మాట్లాడుతూ విఆర్ పురం మండలంలోని వరద బాధితులకు ఇటీవల చెల్లించిన ప్రభుత్వ సహాయంలో అవకతవకాలు జరిగాయని తెలిపారు. మండలంలో సుమారు 8 గ్రామ పంచాయతీలలో గ్రామాలు నీట మునిగి రహదారి లేక అనేక ఇబ్బందులు పడి ఆస్తి నష్టపోవడం జరిగిందని, కాని ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు చెల్లించవలసిన వరద సహాయంలో నేటికీ అందకపోవడం దారుణమన్నారు. కొన్ని కుటుంబాల వారి ఇళ్లు పడిపోయిన నష్ట పరిహారం ఇవ్వలేదని, అదే సందర్భంలో కొంతమంది ఇళ్లు పడిపోక పోయినా ఫుల్ డేమేజ్‌గా రాసి నష్టపరిహారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. సర్వే లిస్టులో వచ్చిన ఇల్లు ఎన్ని సర్వే లిస్టులో రాణి ఇల్లు ఎన్ని విచారణ చేసి, వరదలో మునిగిన ప్రతి ఇంటికీ వరద సహాయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, కార్యదర్శి బురక కన్నారావు, సిద్దు, బొర్రా నరేష్ కుమార్, బీరక సూర్య ప్రకాష్ రావు, ముత్యాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవం

ప్రజాశక్తి -చింతూరు

చింతూరు సినిమా హాల్ బజారులో ఉన్న విఘ్నేశ్వర దత్తాత్రేయ సహిత షిర్డీ సాయిబాబా ఆలయం పదో వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం కాగడా హారతి. పంచామృతాభిషేకాలు, గణపతి పూజ పుణ్యవచనం, భద్ర మండల ఆరాధన, లక్ష్మీ గణపతి హారతి, పూర్ణాహుతి సాయం సంధ్య హారతి, పల్లకి ఊరేగింపు ఉత్సవం, సేజ్ ఆరతి తీర్ధ ప్రసాదాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రంపచోడవరం

ఉద్యానవన పంటలకు సంబంధించి ఆ శాఖ ముద్రించిన డైరీని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే సోమవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదిష్కరించారు. అనంతరం ఉద్యానవన శాఖ సిబ్బందికి డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డైరీలో ఉన్న ఉద్యానవన పంటలకు సంబంధించిన విధి విధానాలను అధికారులు, సిబ్బంది అధ్యయనం చేసి, క్షేత్రస్థాయిలో రైతులకు తెలియజేయాలని కోరారు. ఏయే పండ్ల మొక్కలు పెంచుకోవాలో, ఏ సమయంలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో, ఆయా పంటలపై రైతులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి రాంబాబు, ఉద్యానవనశాఖ అధికారులు కె.చిట్టిబాబు, ఎన్.రమేష్, సచివాలయాల హార్టికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉద్యానవన శాఖ డైరీని ఆవిష్కరిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

అలరించనున్న దిల్‌వాలా మూవీ : రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : దిల్‌వాలా మూవీ అన్ని తరగతుల ప్రేక్షకులను అలరిస్తుందని నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. టర్నర్ చౌల్ట్రీలో ఈ మూవీకి సంబంధించి షూటింగ్ జరుగుతుంది. ఈ సందర్భంగా సోమవారం చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ మూవీలో ప్రధాన పాత్రను పోషిస్తున్న నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, క్రైమ్ -కామెడీ మిళితమైన కథాంశంతో ఈ మూవీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఒక మంచి సినిమాలో చేస్తున్న అనుభూతి కలుగుతుందన్నారు. తన పాత రోజులు గుర్తుకు వచ్చాయని చెప్పారు. 15 రోజులుగా ఈ మూవీ ఏకదాటిగా విశాఖలో షూటింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ మూవీలో సరికొత్త రాజేంద్రప్రసాద్‌ను ప్రేక్షకులు చూస్తారని చెప్పారు.

డైరెక్టర్ వీరభద్రచౌదరి మాట్లాడుతూ ఈ మూవీ మొదటి షెడ్యూల్‌ను హైదరాబాదులో పూర్తిచేసినట్లు తెలిపారు. విశాఖలో రెండో షెడ్యూల్ ప్రారంభించామని చెప్పారు. సీనియర్ నటులు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఈ చిత్రంలో మంచి క్యారెక్టర్ చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే షూటింగ్ పూర్తిచేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్మాత నరసింహ, ఎంపీ ఎంవివి సత్యనారాయణ, పాల్గొన్నారు.

బడ్జెట్ గిఫ్ట్ కూపన్ వెనక్కి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : జివిఎంసి 2023-24 బడ్జెట్ సమావేశం ఈ నెల 15న జరగబోతున్న సందర్భంగా రూ.15 వేల విలువ కలిగిన కూపన్‌ను గిఫ్ట్‌గా అందరు కార్పొరేటర్లతోపాటు 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావుకు కూడా పంపించారు. అయితే ఈ గిఫ్ట్‌ను గంగారావు తిరస్కరిస్తూ తిరిగి వారికే సోమవారం పంపించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన చేస్తూ ఈ గిఫ్టులు సంస్కృతికి తానే కాకుండా, 78 వార్డు అయిన స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ ప్రజలందరూ కూడా తీవ్ర వ్యతిరేకమని తెలియజేశారు. గత బడ్జెట్ సందర్భంగా కూడా జివిఎంసి పెద్ద బ్రీఫ్ కేస్ పంపించారని, అప్పుడు కూడా దానిని తిరిగి పంపించిన విషయం గుర్తు చేశారు. గిఫ్ట్‌ల పేర ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధ్యయన యాత్ర పేర కార్పొరేటర్లను ఢిల్లీ, ఆగ్రా, సిమ్లా, చండీఘర్ వంటి నగరాలకు తీసుకెళ్లి రూ. కోట్లు వృథా చేశారని విమర్శించారు. ఆ అధ్యయన యాత్రను కూడా తాను బహిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ నగరాన్ని పన్నుల నగరంగా మార్చి, కార్పొరేటర్లకు గిఫ్టులు పంపిణీ చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు.

ఆస్తి విలువ ఆధారంగా పన్ను విధించే పద్ధతి తీసుకొచ్చి ప్రజలపై వందల కోట్ల భారాలు వేశారని తెలిపారు. ఏటా 15 శాతం పెంచుతున్నారని పేర్కొన్నారు. మురుగు నీటి పన్ను విధించారని, చెత్తపై యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నారని, బిల్డింగ్ ప్లాన్లు, ట్రేడ్ లైసెన్స్, ప్రొఫెషనల్ టాక్స్ ఇలా అనేక రూపాల్లో చార్జీలు పెంచారని వివరించారు. ఇలా ప్రజలపై భారాలు మోపి కార్పొరేటర్లకు గిఫ్టులు ఇవ్వటాన్ని ప్రజలెవ్వరూ హర్షించరని పేర్కొన్నారు. కనుక గిఫ్ట్‌ల సంస్కృతిని విడనాడాలని కోరారు. ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

పర్యాటకాభివృద్ధికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-విశాఖపట్నం : జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించి ప్రతిపాదనలు తయారుచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్థలు జిల్లాలో పర్యాటక పరంగా దోహదపడే కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రికల్ బైక్స్ యోయో రైడ్స్, విహంగ్ ఎడ్వెంచెర్స్ వారి పారా మోటార్ ఫ్లైయింగ్, పారా సైలింగ్, నీటిపైన, రోడ్డు, ఇసుక, పర్వతాలపై రైడ్ చేయగల ఆల్టేరియన్ వెహికల్స్ వివరాలను సంబంధిత సంస్థల అధినేతలు వివరించారు.

స్పందనకు 60 అర్జీలు

వినతులు స్వీకరిస్తున్న పిఒ సూరజ్ గనోరే, ఇతర అధికారులు

ప్రజాశక్తి - రంపచోడవరం : స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యలపై బాధిత ప్రజలు 60 అర్జీలు సమర్పించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అధికారి సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ శుభం బన్సల్, ఐటీడీఏ ఎపీఓ సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వై.రామవరం మండలం కొప్పులకోట గ్రామంలో పది కుటుంబాలకు చెందిన 50 ఎకరాలకు సాగునీరు అందించే విధంగా చెక్ డాం ఏర్పాటు చేయాలని బట్ట సోమయ్య విన్నవించారు. గాలిపాడు పంచాయతీలోని గడప రాళ్లపల్లి వీధిలో చెక్ డాంకు పూడికతీత పనులు చేయించాలని విండెల గంగయ్య కోరారు. కోట గ్రామానికి చెందిన 82 ఏళ్ల వృద్ధురాలు బట్ట సన్యాసమ్మ వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. తనకు 18 ఏళ్లు అని, పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని దేవీపట్నం గ్రామానికి రాయిపాటి శాంభవి వినతిపత్రం అందజేశారు. గంగవరం మండలంలోని నెల్లిపూడి గ్రామం సర్వే నెంబర్ 103/3 , 268/1లోని భూ సమస్యలను పరిష్కరించాలని బొట్టా లోవకుమార్ విన్నవించారు. తనకు ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయాలని మారేడుమిల్లి

కేంద్ర బడ్జెట్‌పై 'గీతం' వర్సిటీలో వర్క్‌షాప్

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న పురందరేశ్వరి

ప్రజాశక్తి- మధురవాడ : కేంద్రబడ్జెట్‌పై విద్యార్థులలో అవగాహనకు సోమవారం గీతం విశ్వవిద్యాలయంలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథి కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, కేంద్రబడ్జెట్‌లో మహిళ సాధికారికత, యువతలో నైపుణ్యాల పెంపు, విద్యారంగం ప్రగతికి పెద్దపీట వేశారన్నారు. కోవిడ్ మహమ్మారితో పాటు రష్యా ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచాన్ని కుదిపేసిన పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక రంగం సుస్థిరంగా ముందుకు సాగడానికి కేంద్ర ప్రభుత్వ సంస్కరణలే కారణమన్నారు. ఐఎంఎఫ్ వంటి సంస్థల అంచనాల ప్రకారం భారత స్థూల జాతీయోత్పత్తి 6.8 శాతానికి చేరనుందన్నారు. దేశ జనాభాలో 16 - 33ఏళ్ల మధ్య ఉన్న 140 కోట్ల యువ జనాభాను దేశ, ప్రపంచ ఆర్థిక రంగంలో భాగస్వామ్యం చేసేలా నైపుణ్యాల పెంపుపై కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ పిఎస్‌వి.మాధవ్ ఛార్టెడ్ అకౌంటెంట్ లంక దినకర్ మాట్లాడుతూ రూ.15 లక్షల కోట్ల క్యాపిటల్ ఎక్సపెండీచర్‌తో మౌలిక సదుపాయాలు మెరుగుతో పాటు పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గీతం కేంపస్ లైఫ్ ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అధ్యక్షత వహించగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పాల్గొన్నారు.

పివిటిజిల అభివృద్ధికి నిధులు

ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న పిఒ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: దేశ వ్యాప్తంగా ఆదిమ జాతి గిరిజనులు (పివిటిజిలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ స్పష్టం చేసారు. పాడేరు ఐటిడిఎ పరిధిలో నివశిస్తున్న ఫోర్జ, గదబ, కోదు సామాజిక వర్గాల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో తహశీల్దారులు, ఎంపిడిఒలు, ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పివిటిజిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, త్వరలో నిధులు విడుదల అవతాయని చెప్పారు. పివిటిజి గ్రామాల్లో విద్యుత్తు, రహదారుల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల వంటి సామాజిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు, స్వయం ఉపాధి పథకాలు వంటి వ్యక్తిగత లబ్ది చేకూరుతోందన్నారు. గత వారం ఢిల్లీలో ఐటిడిఎల పిఒలతో సమావేశం నిర్వహించారని చెప్పారు. ఎంపిడిఒలు, తాహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయం సిబ్బంది సహకారంతో పివిటిజిల జనాభా, ఉపకులాల వారీగా వివరాలు సమగ్రమైన డేటా సేకరించాలని చెప్పారు. పివిటిజిల డేటా సేకరణ పక్కాగా ఉండాలని సూచించారు. ఈనెల 20వ తేదీలోపు డేటా సేకరించి సమర్పించాలని సూచించారు. పివిటిజిల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ఎపిఒలు ఎం.వేంకటేశ్వరరావు, విఎస్ ప్రభాకర రావు, డిఎల్ పిఒ పి.ఎస్ కుమార్, ఎంపిడిఒలు, తహశీల్దారులు, అరకు వేలీ టిడబ్ల్యూ ఇఇ కె.వేణుగోపాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, జిసిసి డిఎం కె.పార్వతమ్మ, పాడేరు ఎంపిడిఒ నవీన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ పెట్రోలింగ్ వాహనం ప్రారంభం

ప్రజలకు నిరంతర సేవలు : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాశక్తి -అరకులోయ రూరల్ : ప్రజలకు నిరంతర సేవలు అందించేందుకు ప్రత్యేక పెట్రోలింగ్ వాహనాలను ప్రారంభిస్తున్నట్లు అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చెప్పారు. అరకులోయ మండల కేంద్రంలోని గిరిజన మ్యూజియం వద్ద అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ పెట్రోలింగ్ వాహనాన్ని ఆయన సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, అరకులోయలో పర్యటించే పర్యాటకులకు, స్థానిక ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ మొబైల్ పెట్రోలింగ్ వాహనం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగిన ప్రజలు వెంటనే సంప్రదించాలన్నారు.మైదాన ప్రాంతంలో ఇటువంటి పెట్రోల్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని, అరకులోయ పర్యాటక కేంద్రం కావడంతో దీనిని ప్రారంభించామని చెప్పారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి అరకు మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని, దానిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, దొంగతనాలు, వాహనాల చోరీలపై నిఘా ఉంచి అడ్డుకట్ట వేయడం జరుగు తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు ఈ ప్రాంతంలో యాక్సిడెంట్లు జరిగిన వెంటనే అక్కడికి ఈ వాహనాలు చేరుకొని వెంటనే సహాయ కార్యక్రమాలు చేపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్, పెదలబుడు సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఎంపీటీసీ ఎల్బీ భీమరాజు, ఎంపీపీ ఉషారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి భూముల లీజు రద్దుపై హర్షం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: అల్లూరి జిల్లా ఏజెన్సీలో లీజుకిచ్చిన పాడేరు, అరకు వ్యాలీ ఆర్‌టిసి భూముల లీజును రద్దు చేస్తూ ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ మేరకు హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆదివాసి హక్కుల పరిరక్షణ సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పి.లింగమూర్తి, సిహెచ్.నాగరాజు, వైసిపి అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమవారం ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా గత నెల జనవరిలో ఆర్‌టిసి స్థలాల లీజుకు ఓపెన్ టెండర్ నిర్వహించారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఆర్ టిసికి సంబంధించిన భూముల లీజును రద్దు చేయాలని ఫిర్యాదు చేసామని పేర్కొన్నారు. ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని లీజును రద్దు చేస్తూ ఐటిడిఎ పిఒ ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి లీజు రద్దు ఉత్తర్వులు జారీ చేసినందుకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ, సబ్ కలెక్టర్ వి. అభిషేక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -సీలేరు : జీకే వీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్‌కె ఖాదర్ మస్తాన్ వల్లి, కె. సౌమ్య ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై సీలేరులో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి వద్ద ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ సెంటర్ వరకు సాగింది. అక్కడ మానవహారం చేపట్టారు. 'కుష్టు వ్యాధితో పోరాడుదాం, కుష్టు వ్యాధి గత చరిత్రని తిరగరాద్దాం, కుష్టు వ్యాధి శాపం కాదు ఒక సాధారణ చర్మవ్యాధి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మస్తాన్ వల్లి, సౌమ్య మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి నెలాఖరు వరకు కుష్టు వ్యాధిపై విస్తృతంగా ప్రచారం చేయడం చేస్తున్నట్లు చెప్పారు. స్పర్శ లేని మచ్చ కుష్టు వ్యాధి కావచ్చుని, ఎవరు అశ్రద్ధ చేయొద్దని సూచించారు. పరీక్షల్లో కుష్టు వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు పంపిణీ

సీలేరులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఆరోగ్యసిబ్బంది

రాజవొమ్మంగిలో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీ

చేస్తామన్నారు. కుష్టు వ్యాధి రహిత దేశంగా తీర్చిదిద్దడమే అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్.త్రినాధ, ఎంఎల్‌హెచ్ పి.వరలక్ష్మి ఏఎన్ఎంలు బి.దేవి, సాయికృష్ణ, ఆశా కార్యకర్తలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారి లిఖిత అన్నారు. సోమవారం కుష్టి వ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో గ్రామ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అల్లూరి సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లిఖిత మాట్లాడుతూ, కుష్టు రోగుల పట్ల వివక్ష చూపరాదని, ప్రేమతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగ వాసు, పిహెచ్‌సి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.54లక్షలతో దారాలమ్మ ఆలయ నిర్మాణం

దేవాదాయశాఖ డిఒ శివమరాకృష్ణ

పరిశీలిస్తున్న దేవాదాయశాఖ డిఒ శివరామకృష్ణ

ప్రజాశక్తి -సీలేరు :అంతర్రాష్ట్ర ఆరాధ్య దైవంగా కొలుస్తున్న ఘాట్ రోడ్‌లోని దారాలమ్మ అమ్మవారి ఆలయాన్ని రూ.54 లక్షలతో నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని దేవాదాయ శాఖ డిఈ శివరామకృష్ణ వెల్లడించారు. జీకే వీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో ఉన్న దారాలమ్మ ఆలయంలో సోమవారం తెల్లవారుజామున అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో హోమం చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం శివరామకృష్ణను స్థానిక భక్తులు దుస్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సిజిఎస్ ఫండ్స్ ద్వారా రూ.54 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అన్ని హంగులతో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నామని, టెండర్లు త్వరలోనే పిలుస్తామని వెల్లడించారు. దేవాదాయశాఖ ఇఓ సాంబశివరావు సమక్షంలో ఆలయ నిర్మాణానికి కొలతలు తీయడం జరిగిందని, నివేదికను రాష్ట్ర ఎండోమెంట్ ఉన్నతాధికారులకు పంపిస్తామని, త్వరలోనే ఆలయ నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామని డిఈ శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల గణేశ్వరరావు ఎం.నాగేశ్వరావు దంపతులు, తునికి చెందిన బి.రాంబాబు, బి దారేసు, బి. వాసు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు పెన్షనర్ల ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నేత

ప్రజాశక్తి-కరాస : డిమాండ్లను సత్వరమే నెరవేర్చాలని కోరుతూ ఆల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఎఫ్ రీజనల్ కార్యాలయం వద్ద సోమవారం ఇపిఎఫ్ 95 పెన్షనర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీటీ మూర్తి మాట్లాడుతూ, కోర్టు తీర్పును అమలు చేయాలని, పెన్షనర్లందరికీ హయ్యర్ పెన్షన్, రూ.తొమ్మిది వేలు కరువుభత్యం, భార్యాభర్తలకు వైద్య సదుపాయం, 2014 ముందు, తర్వాతన్న క్లాసులు రద్దు, హయ్యర్ పెన్షన్ పొందుతున్న వారికి నిలుపుదల చేసిన ఇపిఎఫ్ చెల్లింపు తదితరసమస్యలను పరిష్కరించాలని కోరారు.. అనంతరం పిఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో యువిఎస్ఎన్ వర్మ , జిల్లా కార్యదర్శి జె.కోటేశ్వరరావు, కె.సూర్యచంద్రరావు, కె నూకరాజు, పి భాస్కరరావు, శ్రీనివాసమూర్తి, తులసిరావు, జి సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

15, 17 తేదీల్లో పరీక్షలు

ప్రజాశక్తి డుంబ్రిగూడ:-ఈ ఏడాది విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలోని విద్యా నభ్యసిస్తున్న విద్యార్థులకు ఈనెల 15న నైతిక, మానవ విలువల పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డుంబ్రిగుడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.పార్వతి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాదిలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పరీక్షలతో పాటు 17న పర్యావరణ విద్యపై పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆయా పరీక్షల్లో ప్రథమ సంవత్సర విద్యార్థులు విధిగా హాజరు కావాలని చెప్పారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని తెలిపారు.

ఎమ్మెల్సీ రఘురామ్‌కు ఎమ్మెల్యేల పరామర్శ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: వైసిపి శాసనమండలి సభ్యులు తలశిల రఘురాంను, ఆయన కుటుంబ సభ్యులను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పరామర్శించారు. శాసనమండలి సభ్యులు రఘురాం భార్య స్వర్ణకుమారి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయవాడ గొల్లపూడిలోని రఘురాం నివాసానికి సోమవారం ఎమ్మెల్యేలు చేరుకొని స్వర్ణకుమారి చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం రఘురామ్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల: స్థానిక జీ.మాడుగుల పోలీస్‌ల ఆధ్వర్యంలో 198 బెటాలియాన్ కామాండెంట్ రాజేష్ ఆదేశాల మేరకు సిఆర్‌పిఫ్ క్యాంపు ఇంచార్జి డిఎస్‌పి రాజా సోమవారం స్థానిక దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ నానక్ సింగ్ పాల్గొన్నారు

స్పందన అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విశాఖపట్నం : స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై సోమవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

17న కాఫీ రైతుల ధర్నా

సంతలో ప్రచారం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి- పెదబయలు:కాఫీ రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు. మండలం సోమవారం వారపు సంతలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 17న పాడేరు ఐటిడిఎ వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు బొండా సన్నిబాబు, కే.సర్బన్న, నీలకంఠం, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి -కంచరపాలెం: కంచరపాలెం బిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అంశాల్లో శిక్షణ పొందిన వారికి సోమవారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం అధ్యక్షులు మధు పాల్గొని, యోగాతోపాటు బహుముఖ సేవా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న బిఎన్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఫౌండేషన్ కన్వీనర్ బుజ్జి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రోటరీ క్లబ్ మహిళ కార్యక్రమాల ప్రధాన నిర్వాహకురాలు మోదమాంబిక, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభ, ఫౌండేషన్ ప్రధాన నిర్వాహకులు ఎస్ అప్పలరాజు, టైలరింగ్ టీచర్ పి సావిత్రి, కంప్యూటర్ కోర్సుల ఫ్యాకల్టీ కె ప్రభాకర్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఫ్యాకల్టీ సతీష్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ కష్ణారావు, డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు విజయ, హోమియో డాక్టర్ నమ్మి సరళ, విసిసి నిర్వహణ సహాయకులు పి రామారావు, పాల్గొన్నారు. ఫౌండేషన్ సేవలకు ఆర్థికచేయూతనందిస్తునన రోటరీ క్లబ్‌కు కన్వీనర్ బుజ్జి ధన్యవాదాలు తెలిపారు. వంది మంది విద్యార్థులు, మహిళలకు సర్టిపికెట్లను అందజేశారు.

విశ్వనాథ్, వాణీ జయరామ్‌కు ఘననివాళి

నివాళులర్పిస్తున్న కళాపీఠం సభ్యులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : కళాతపస్వి కె విశ్వనాథ్, మధుర గాయని వాణీ జయరాం మరణం తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత నందవరపు సోములు అన్నారు. గోపాలపట్నంలో గోపాలపట్నం కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో విశ్వనాథ్, వాణీ జయరాం చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు సంస్కృతికి సాంప్రదాయాలను ప్రతిబింబించే ఎన్నో చిత్రాలకు విశ్వనాథ్ దర్శకత్వం వహిస్తే, వాటిలోని పాటలకు తన గాత్రదానంతో వాణిజయరాం జీవం పోసి అనేక అవార్డులు, రివార్డులతోపాటు ప్రజాభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. కార్యక్రమంలో కళాపీఠం అధ్యక్షులు గోరకాల రామదాసు, సభ్యులు కంప అప్పారావు, కె.నూకరాజేశ్వరరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆర్టీసీ బస్సు కింద పడి ప్రయాణికుడు మృతి



సన్యాసిరావు మృతదేహం

ప్రజాశక్తి-కొయ్యూరు : ఆర్టీసీ బస్సు కింద పడి ప్రయాణికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చింతలపూడి పంచాయతీ పరిధి లుబ్బర్తి జంక్షన్‌లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... లుబ్బర్తి గ్రామానికి చెందిన తూబే సన్యాసిరావు (53) జీకే వీధి మండలంలో ఇంటర్మీడియట్ చదువుతున్న తన కుమార్తెను చూడడానికి వెళ్లి, సోమవారం తిరుగు ప్రయాణంలో పాడేరు నుండి మంప వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాడు. తన స్వగ్రామం లబ్బర్తి జంక్షన్ వద్ద బస్సు దిగుతుండగా డ్రైవర్ అకస్మాత్తుగా బస్సును ముందుకు పోనివ్వడంతో సన్యాసిరావు బస్సు నుండి కిందకు పడిపోయాడు. వెంటనే బస్సు వెనుక చక్రాలు సన్యాసిరావు శరీరం మీద నుండి వెళ్లడం వల్ల నడుము కింది భాగం, మర్మావయవాల మీద తీవ్రంగా గాయాలై ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్సై రాజారావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి -అనంతగిరి:మండలంలోని కొండిబ పంచాయతీ పరిధి కరకవలస ధముకు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి 1 గంట సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న రాంబాబు మృతి చెందారు. పర్యాటక కేంద్రాలు తిలకించేందుకు స్నేహితులతో కలిసి ఆదివారం వచ్చి తిరుగుప్రయణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తమ స్నేహితులతో కలిసి ఇండికా కారులో వెళుతున్నారు. కారు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో తీవ్రంగా గాల పాలైన హెడ్ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు మృతదేహాన్ని ఆదివారం అర్ధరాత్రి మూడు గంటలు సమయంలో ఎస్ కోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించినట్లు పోలీసులు తెలిపారు